



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట


శుక్రవారం 22 ఆగష్టు 2025


## వినాయక చవితి పండుగ విగ్రహాలకు
# గిరాకీ మెండుగా

**మెదక్ మేజర్ న్యూస్**

తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని అది దేవుడిని పూజించే వినాయక చవితి పండుగ దగ్గర కొస్తుండడడంతో విగ్రహాలను పెట్టీ నవరాత్రి





ఉత్సవాలను నిర్వహించే యువకులకు ఉరకలు వేసే సమయం వచ్చింది. చందాలు వసూలు చేసుకొని విగ్రహాలు పెట్టడానికి వసూళ్ల

మిగతా 2 లో..

## ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే
# చర్యలు తప్పవు

మల్కాపూర్‌లో పార్కు స్థలం పరిశీలన

డాక్యుమెంటేషన్ పూర్తి చేసి కఠిన చర్యలు

అక్రమంగా ఆక్రమిస్తే ఊరుకోమని హెచ్చరిక

డి ఎల్ పి ఓ అనిత

సూర్య కథనానికి స్పందన



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ శివారులో నేషనల్ హైవే పక్కన ఓ ప్రైవేటు వెంచర్‌లో పంచాయితీకి కేటాయించిన 10 శాతం ల్యాండ్‌ను ఆక్రమించారన్న వరుస కథనాలపై అధికారులు స్పందించారు. ఈ నేపథ్యంలో డి ఎల్ పి ఓ అనిత, ఎం పి ఓ శ్రీనివాస్ గ్రామపంచాయతీ కార్యదర్శి రఘువీర్ గౌడ్ పార్క్ స్థలాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎల్పీఓ అనిత

మిగతా 2 లో..

## రసాయన ఎరువులకు ధీటుగా నానో
# యూరియా తో ప్రయోజనాలు



4 లో..

# మట్టి వినాయకులను పూజించాలి: కలెక్టర్ ప్రావీణ్య



8 లో..

## ఏటిసి విద్యార్థులకు
# ఉజ్వల భవిష్యత్

సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి



మిగతా 2 లో..

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు
# సైనికుల్లాగా పని చేయాలి

ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు మానుకోవాలి..

ప్రతిపక్ష పార్టీల కుట్రలను తిప్పి కొట్టాలి...

స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి.

ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి..



**దుబ్బాక మేజర్ న్యూస్:**

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. దుబ్బాక సి ఎస్ ఆర్ క్యాంపు కార్యాలయంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై ఆయన మాట్లాడారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కేంద్రంలో బి జె పి ప్రభుత్వం మనకు కావాల్సిన యురియను అందించడం లేదన్నారు. అందుకే రైతులకు యూరియా కొరత ఏర్పడుతుందన్నారు. రాష్ట్రప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి రైతులకు ఎలాంటి ఇబ్బంది

మిగతా 2 లో..

## గణేష్ నవరాత్రులను ప్రశాంతంగా
# నిర్వహించుకోవాలి

8 లో..

# వినాయక చవితి పండుగ విగ్రహాలకు గిరాకీ మెండుగా

(మొదటి పేజీ తరువాయి..)

బలవంతపు వసూళ్లు చేపడుతున్నారు. ఇలాంటి చేష్టల వల్ల అబోతుపల్లి వద్ద ఇటీవల తాడును దాటబోయి బైకుపై వస్తున్న తల్లి కొడుకు తీవ్రంగా గాయపడి ఆసుపత్రుల పాలయ్యారు. ఇదిలా ఉంచితే... అన్ని గ్రామాల్లో వినాయక విగ్రహాల ఏర్పాట్లు జరుగుతున్నాయి. యువకుల్లో విగ్రహాల ఏర్పాటుపై ఏటేటా పెరుగుతున్న ఆసక్తి వల్ల విగ్రహాల అమ్మకాలు పెరుగుతున్నాయి. తూప్రాన్ లో విగ్రహాల అమ్మకాల స్టాళ్లు ఇరవై రోజుల నుంచే వెలిశాయి. అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. రాజస్తాన్ కు చెందిన వినాయక్ అనే వ్యక్తి గత 25 యేళ్ల నుంచి ఇక్కడ షెడ్లు ఏర్పాటుచేసుకుని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ముడి పదార్థాలతో తీరొక్క ఆకారంలో కలర్ ఫుల్ వినాయక విగ్రహాలను తయారు చేస్తూ సీజన్లో మంచి లాభాలను పొందగలుగుతున్నాడు. విగ్రహాలున్న షేడ్ల వద్ద కొనుగోలుదారులతో ప్రతిరోజూ సందడిగా కనిపిస్తోంది. గత ఏడాది కన్నా విగ్రహాల ధరలు పెరిగాయంటున్నారు. 2 ఫీట్ల నుంచి 15 ఫీట్ల ఎత్తువరకు విగ్రహాలు అమ్మకానికి ఉన్నాయి. 12 ఫీట్ల విగ్రహం 30 నుంచి 45 వేల రూపాయల వరకు ధర ఉంది. అన్నిరకాల సైజుల్లో విగ్రహాలు అమ్ముడవుతున్నాయి. యువకులు విగ్రహాలను కొనుగోలు చేసి గ్రామాలకు తీసుకుపోతున్నారు. విగ్రహాల ప్రతిష్ట కోసం ఆకర్షనీయంగా మండపాలు ఏర్పాటవుతున్నాయి. వినాయక చవితి సందర్భంగా యువకుల్లో భక్తి భావం,ఆర్థిక వనరులను సమకూర్చుకునే నేర్పు వస్తుందేమో కానీ చందాల పేరుతో పెరుగుతున్న విచ్చలవిడితనం వల్ల దాతలకు తల భారమే అవుతోంది. పైగా భక్తి భావంతో వేయాల్సిన నవరాత్రి పూజలు పక్కదారులు పడుతున్నాయి. పూజల పేరుతో యువకులు విందులు, చిందులకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇలాంటి సాంప్రదాయం దూరమై భక్తి భావంతో విగ్రహాలను ప్రతిష్టించి పూజలు జరిపితే చందాలు ఇచ్చే దాతలు,ప్రజలు సంతోషిస్తారు. నవరాత్రి ఉత్సవాల నిర్వహణ ఆనందాలను పంచాలే కానీ విషాదాన్ని,వికారాన్ని వ్యాప్తి చెందకుండా చూసుకుంటే అందరికీ సంతోషదాయకమే అవుతుం

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లాగా పని చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

కలగకుండా చేస్తుందని తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివిధాల చర్యలు తీసుకుంటుందని ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. అధికారులతో మాట్లాడి జిల్లాలో యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులు అధైర్యపడవద్దని కేంద్ర ప్రభుత్వం యూరియా అందించడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. నియోజక వర్గాల అభివృద్ధి కోసం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తామన్నారు. దుబ్బాక నియోజక వర్గంలో నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తామన్నారు. వీలైనంత తొందరలో వ్యవసాయ మార్కెట్ పదవులతో పాటుఇతర పోస్టులను స్థానిక ఎన్నిక ఎన్నికల ముందే నియామకాలు చేస్తామన్నారు. నియోజక వర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి ప్రోటోకాల్ పదవి కావాలని పార్టీ శ్రేణుల కోరిక మేరకు తను అధిష్టానం తో మాట్లాడి ఆయనకు ప్రోటోకాల్ పదవి ఇస్తామన్నారు. ఇక్కడికి వచ్చిన మీరందరు మీకోసం తనను అడిగారని. పార్టీ బలోపేతం కోసం పార్టీ మనుగడ కోసం మీరేమి చేస్తారని మంత్రి వివేక్ వెంకటస్వామి నాయకులను అడిగారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో గ్రామాలలో పార్టీ నాయకులను సర్పంచ్ లు గా ఎంపీటీసీ లుగా జెడ్పీ టీసీలుగా గెలిపించాలనికోరారు. అప్పుడే మీరు అనుకున్న పనులు జరుగుతాయన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. ఈ దుబ్బాక నియోజక వర్గంలో బి అర్ ఎస్ ఎమ్మెల్యే గెలిచారు. మీకు పనులు జరగాలంటే అధికారులు వినాలంటే ఇక్కడ పార్టీ బలోపేతం కావాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. బి అర్ ఎస్ పార్టీ లేనిపోని పనికి మాలిన చర్యలు చేపడుతుందని వాటిని అడ్డుకోవాలని అన్నారు. తను ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రిని సిద్దిపేట గజ్వేల్ దుబ్బాక నియోజక వర్గలలో బి అర్ ఎస్ ఎమ్మెల్యే లు గెలిచారని దీనిని దృష్టిలో ఉంచుకొని నియోజక వర్గాల అభివృద్ధి కి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లాగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డిపిఓ తిరిగి పోస్టింగ్‌పై ప్రజలలో చర్చ.

**సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్.**

సంగారెడ్డి జిల్లాలో జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) నియామకం మరోసారి వివాదానికి దారితీసింది. గతంలో ఒక కారోబార్ ఇచ్చిన ఫిర్యాదుతో, జిల్లా కలెక్టర్ ఆయన్ను కమిషనర్‌కు సరెండర్ చేసిన విషయం తెలిసిందే. అయితే, ఇప్పుడు అదే అధికారిని తిరిగి జిల్లాలోనే పోస్టింగ్ ఇవ్వడంపై గ్రామీణ ప్రజలు, పంచాయతీ సిబ్బంది, కారోబార్లలో ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. “సరెండర్ చేసిన అధికారిని తిరిగి ఎలా తీసుకొచ్చారు?” అన్న ప్రశ్న అందరిలో వినిపిస్తోంది. గ్రామాల కలెక్షన్ పనులు నిలిచిపోయినా, సొంత లాభాలు మాత్రం ఫుల్‌గా చేసుకుంటున్నారన్న ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. అభివృద్ధి ఏ దిశగా సాగుతుందన్న అనుమానం కూడా ప్రజల్లో వ్యక్తమవుతోంది. ప్రజలు, పంచాయతీ సిబ్బంది అభిప్రాయం ప్రకారం ఒక ఐఏఎస్ అధికారి సరెండర్ చేసిన స్థాయిలో తప్పు చేసి ఉంటే, అదే జిల్లాకు తిరిగి తీసుకొచ్చే పరిస్థితి ఎందుకు వస్తుంది? నిజాయితీగా పనిచేస్తున్న క్రింది స్థాయి సిబ్బందిపై ఇలాంటి అధికారులు ఒత్తిడి తెచ్చే అవకాశం ఉందని ఆందోళన. తెలంగాణ రాష్ట్రంలో డిపిఓ స్థాయి అధికారులు ఇంకెవరూ లేరా? అని ప్రశ్నలు లేవుతున్నాయి. రాజకీయ హస్త????? లేకుండా ఇలాంటి నియామకాలు జరుగవని ప్రజలు భావిస్తున్నారు. “అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న అధికారిని అదే జిల్లాకు తిరిగి రప్పించడం వెనుక ఎవరి ప్రోత్సాహం ఉంది?” అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. ప్రజల వాదన ప్రకారం, నిజాయితీగా పనిచేసే అధికారులను ప్రోత్సహించి, అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న వారిని దూరం పెట్టాలి. లేకపోతే, ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలపై ప్రజలు నమ్మకం కోల్పోతారని స్పష్టం చేస్తున్నారు.

## మూడు రోజులుగా నల్ల నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఆవేదన

**కంది మేజర్ న్యూస్.**

కంది మండలం బోతోల్ గ్రామంలో మూడు రోజులుగా నల్ల నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే వర్షాకాలం కారణంగా తాగునీటి సమస్యలు తలెత్తుతుండగా, నల్ల నీరు పూర్తిగా ఆగిపోవడంతో ప్రజలు ప్రైవేట్ బోర్లు, ట్యాంకర్లపై ఆధారపడే పరిస్థితి ఏర్పడింది. “మూడు రోజులుగా మేము నల్ల నీరు కోసం ఎదురు చూస్తున్నాం. అధికారులు ఎలాంటి స్పందన చూపడం లేదు. కనీస తాగునీటి సౌకర్యం లేకపోవడం వల్ల మా కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయి” అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు తక్షణమే సమస్యను పరిష్కరించి, నియమితంగా నల్ల నీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులు, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

## ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు తప్పవు

(మొదటి పేజీ తరువాయి..)

మాట్లాడుతూ‘ప్రభుత్వ స్థలాలు, పంచాయతీ స్థలాలు ఎవరైనా అక్రమంగా ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు. పార్కు స్థలానికి సంబంధించిన డాక్యుమెంటేషన్‌ను పూర్తిగా పరిశీలించి, సమగ్ర విచారణ జరిపి ఆక్రమించిన వారిపై తగిన చర్యలు తీసుకుంటాం” అని స్పష్టం చేశారు.

# ఏటిసి విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

**మెదక్ మేజర్ న్యూస్**

ప్రభుత్వ ఐటిఐ కాలేజీలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హైమావతి అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ ఐటిఐ కాలేజీలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను గురువారం కలెక్టర్ సందర్శించారు. ఐటిఐ కళాశాలలోని ఇండస్ట్రియల్ రోబోటిక్ డిజిటల్స్ అడ్వాన్స్ సీఎన్సీ మిషన్ టెక్నాలజీ మెకానిక్ ఎలక్ట్రికల్ వాహనం బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ ఇంజనీరింగ్ డిజైన్ టెక్నాలజీ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ అండ్ ఆటో మెషిన్లపై అందిస్తున్న శిక్షణ గురించి ప్రిన్సిపల్ వెంకటరమణ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పదవ తరగతి పూర్తయిన విద్యార్థులు సిద్దిపేట జిల్లాలో కుకునూరుపల్లి, ఇర్కోడు,దుబ్బాక ప్రభుత్వ ఐటిఐ కాలేజీలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా నూతన అధునాతన మిషనరీల ద్వారా శిక్షణ ఇస్తూ 100% ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నాయని అన్నారు. జిల్లాలోని ఆటో మొబైల్ భారీ చిన్న తరహా వాహనాల యంత్రాల పనితీరు ప్లంబింగ్ సిఎన్సి మిషనరీ ఇతర సాంకేతిక పరిజ్ఞానంపై అందిస్తున్న శిక్షణను స్వయం ఉపాధి రంగాలపై విద్యార్థులకు అందిస్తున్న శిక్షలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లక్ష్యంతో సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఐటిఐ లో అందించిన శిక్షణ గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఐటిఐ కాలేజీ ఆవరణలో కలెక్టర్ మొక్కలు నాటారు. అలాగే మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారి బండారి చంద్రమ్మ నిర్మిస్తున్న ఇంటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో రాంప్రసాద్, ఐటిఐ కాలేజీ ప్రిన్సిపాల్ వెంకటరమణ, లేబర్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు ఇండస్ట్రియల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో ప్రభుత్వ భూమి అక్రమ కబ్జా.

**పట్టించు కొని అధికారులు.**
**జిల్లా కలెక్టర్ రివ్వు చేయాలి.**
**ప్రజా సంఘాల డిమాండ్.**

**సంగారెడ్డి మేజర్ న్యూస్.**

సంగారెడ్డి పట్టణంలో ప్రభుత్వ భూమి ఆక్రమణపై క్రైమ్ కేసు తరహా ఆరోపణలు వెలువడుతున్నాయి. పట్టణంలోని సర్వే నెంబర్ 374లో, ఎం.పి.డిఓ కార్యాలయం ఎదురుగా ఉన్న భూమిని కొంతమంది వ్యక్తులు నాఖీలి పత్రాలు తయారు చేసి సొంతం చేసుకున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. 2005లో ఈ స్థలాన్ని కుల సంఘాలకు కేటాయిస్తామని ప్రజాప్రతినిధులు హామీ ఇవ్వగా, సంఘాలు అక్కడ శిలాఫలకాలు కూడా ఏర్పాటు చేశాయి. అయితే, ఆ భూమిపై ఇంటి నంబర్లు పొందడం, 59 జి.ఓ కింద అక్రమంగా క్రమబద్ధీకరణ చేయడం ద్వారా కొందరు వ్యక్తులు నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ చర్యలు స్థానికులలో తీవ్ర ఆగ్రహం రేపాయి. “ప్రభుత్వ ఆస్తిని నకిలీ పత్రాలతో కబ్జా చేయడం నేరమే. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని నిర్మాణాలను ఆపాలి, అక్రమ పత్రాలను విచారించి కేసులు నమోదు చేయాలి” అని కుల సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. ఈ భూమి కుల సంఘాలకే కేటాయించాలన్న గత హామీని గుర్తు చేస్తూ, ప్రజలు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# యూరియా కొరకు రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దు



**మెదక్ మేజర్ న్యూస్**

రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని, అవసరమైన యూరియాను సరిపడా అందజేస్తామని కౌడిపల్లి మండల వ్యవసాయ అధికారి స్వప్న జాదవ్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 18500 ఎకరాల్లో వరి పంట సాగు జరుగుతోందని, అందుకోసం 1624 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుందని చెప్పారు. ఇప్పటివరకు 1026 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేసినట్టు వివరించారు. ఇప్పటివరకు ఆగస్టు మాసం అవసరం మేరకు ఎరువుల సరఫరా చేయడం జరిగిందనీ ఎలాంటి ఎరువుల కొరత లేకపోయిన సెప్టెంబర్ మాసములో కొనుగోలు చెయ్యవలసిన రైతులు కూడా ఇపుడే కొనుగోలు చేయడం వల్ల ఎరువుల దుకాణాల వద్ద రద్దీ ఏర్పడుతుందన్నారు. త్వరలోనే 600 మెట్రిక్ టన్నులకుపైగా యూరియా రానున్నదని, రైతులు ఎటువంటి ఇబ్బంది పడరాదని సూచించారు. రైతులు అవసరం మేరకు తగిన సమయంలో తగిన మోతాదులో మాత్రమే ఎరువులు కొనుగోలు చేయాలని కృత్రిమ కొరత ఉందని వదంతులు నమ్మవద్దని, రైతులందరి అవసరానికి తగ్గట్టుగా, వ్యవసాయ శాఖ దశల వారీగా ఎరువులు అందుబాటులో తప్పకుండా ఉంచుతోందని, రైతులకు అవసరమైనంత మేరకు ఎరువులు అందజేస్తామని ఈ సందర్భంగా రైతులను హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణ, ఏఈఓ లు సాహితి, స్రవంతి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ లు ఆర్థిక, రాజకీయంగా ఎదగాలి

**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**



ముదిరాజ్ లు ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ పులిమద్ది సాయన్న ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 60లక్షలు జనాభా కలిగిన ముదిరాజ్ లు ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాలో చాల వెనుకబడి ఉన్నారని పేర్కొన్నారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్న ముదిరాజ్ లకు దక్కాల్సిన హక్కులను రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని, అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ లను రాజకీయంగా, విద్యా, ఆర్థికంగా అభివృద్ధి చెందకుండా, కేవలం కరివేపాకు లాగ ప్రభుత్వాలు వాడుకుంటూ చులకన చేస్తున్నాయని మండి పడ్డారు. స్వాతంత్ర్యం సమరంలో బ్రిటిష్ వారిని ఎదిరించి సిస్తూ ఎందుకు కట్టాలి, నారు పోశావా..? నీరు పెట్టావా.. అరే తెల్ల కుక్క అని సంకేళ్లు తెచ్చి పోరాటం చేసి ఎదిరించి కోట్లాడిన విప్లవ వీరుడు యయాతి వీరుడని గుర్తు చేశారు. ముదిరాజ్ లందరు మండలంలోని ప్రతి గ్రామంలో కమిటీ వేసి ఐక్యమత్యంతో ఉండి విద్యా, ఆర్థికంగా, రాజకీయంగా మొదటి స్థానంలో ఉండాలని, పట్టు పడితే ఉడుము పట్టు పట్టాలని పిలుపునిచ్చారు. త్వరలోనే గ్రామ ముదిరాజ్ కమిటీలను నియమించడం జరుగుతుందని, ముదిరాజ్ సంఘం సభ్యులంతా కలిసిమెలిసి నడవడికలో ముందుండాలని పిలుపునిచ్చారు. ముదిరాజ్ సంఘం నూతనంగా ఎన్నికైన వారిని సంఘం సభ్యులు పూల మాలలతో ఘనంగా సన్మానించారు. మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు వెంకటేష్ ముదిరాజ్, మండల ప్రధాన కార్యదర్శి దయాకర్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు అంజి, ముదిరాజ్ సంఘం కార్యదర్శులు, సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా యువ నాయకులు మధు ముదిరాజ్, బక్కప్ప ముదిరాజ్, శరత్ ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్, సాయిచరణ్ ముదిరాజ్, సంఘం సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## 12వ మహాసభలను విజయవంతం చేయండి

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట్ మండల కేంద్రంలో బాంసేఫ్ ప్రచారకులు, బాంసేఫ్ 12వ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్స్ కరపత్రాల ఆవిష్కరణ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో లితెలంగాణ రాష్ట్ర బాంసేఫ్ అధ్యక్షులు నరేందర్ ఆధ్వర్యంలో కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులాదారిక జనగణన చేస్తామని ప్రకటించిన కులాదారిక జన గణన చేపట్టకపోవడం ద్వారా ఓబిసి ఎస్సి, ఎస్టీ కులాల ప్రజలను మోసం చేస్తున్నాయని వారు అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆయన అన్నారు. ఈవీఎంల విషయంలో మౌనాన్ని పాటించడం ద్వారా అవకతవకలు పాల్పడడం బిజెపి కాంగ్రెస్ పార్టీలు ఒకదానిని ఒకటి సహకరించుకుంటున్నాయని ఆయన ఎద్దేవ చేశారు. తాము పుట్టిన సమాజ అభివృద్ధి కొరకు తమ బానిసత్వాన్ని వదిలించుకోవడం తమ ధనాన్ని తమ అజ్ఞానాన్ని తమ సమయాన్ని వెచ్చించిన వారు ధన్యులు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడిఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్, టి ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్, అంబేడ్కర్ సంఘం అధ్యక్షులు కొత్తల గంగారం,భారతీయ యువ మోర్చా కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఇల్లిందల ప్రభాకర్, భారత ముక్తి మోర్చా కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గడ్డం రవి,నర్సింలు నిజాంపేట్ మండల డిబిఎఫ్ ఉపాధ్యక్షులు బ్యాగరి రాజు,వడ్డెర సంఘం మైశయ్య,మల్లయ్య,మైనార్టీ నాయకులు సమీర్, సలీం, హైమద్ తదితరులు పాల్గొన్నారు.



## మండల సమస్యలు పరిష్కరించాలని తాహసిల్దార్ కు వినతిపత్రం అందించిన బిజెపి నాయకులు...

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల కేంద్రంలో ప్రభుత్వ పక్క భవనాల ను నిర్మించాలని గురువారం బిజెపి మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో తాహసిల్దార్ శ్రీనివాస్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుంట, నందిగామ,చల్మెడ, గ్రామాలలో నిర్మించినటువంటి డబుల్ బెడ్ రూమ్ లను నిరుపేదలకు అందించాలన్నారు.నార్లపూర్, నందగోకుల్, బచ్చు రాజు పల్లి గ్రామాలకు బీటీ రోడ్డు పనులు ప్రారంభించాలని అలాగే కల్వర్టులను ఏర్పాటు చేయాలన్నారు.అలాగే పలు గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వానికి వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి,మండల జనరల్ సెక్రెటరీ నరేష్ మహంకాళి, ఉపాధ్యక్షులు సిద్ధిరామిరెడ్డి, నరేష్ మడవత్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, శ్రీనివాస్ ప్రణయ్, జైల్ సింగ్, అజయ్, రామచంద్రం కుమార్, కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల కేంద్రానికి చెందిన దండు బాల్ రాజు(36) గత కొద్దిరోజులుగా డయాలసిస్ వ్యాధితో బాధపడుతూ బుధవారం రాత్రి మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి,దృష్టికి స్థానిక నాయకులు తీసుకెళ్లగా దయ హృదయంతో స్పందించి మృతుని కుటుంబానికి గురువారం 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆయన సన్నిహితుల ద్వారా అందించారు.ఈ కార్యక్రమంలోపట్టణ అధ్యక్షులు చల్మేటి నాగరాజు, మండల యూత్ అధ్యక్షులు మావురం రాజు, మాజీ ఎంపిటిసిపున్న వెంకటస్వామి,లచ్చపేట రాములు గౌడ్, తాడెం మల్లేశం, పంపరి నగేష్,దేవుని రాజు తదితరులు పాల్గొన్నారు.

## వధువు వివాహానికి ఆర్థిక సాయం..

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ రఫీక్ కుమార్తె ఆఫ్రిన్ వివాహానికి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి,5వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు.నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న కంఠారెడ్డి,కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోమండల యూత్ అధ్యక్షులు మావురం రాజు,మాజీ వార్డు సభ్యులు తిరుమల్ గౌడ్,లచ్చపేట రాములు గౌడ్, పంపరి నగేష్, సిద్ధిక్,షరీఫ్,తదితరులు పాల్గొన్నారు.



## యూరియా విషయంలో రైతులు ఆందోళన చెందవద్దు

రామాయంపేట మేజర్ న్యూస్




రైతులకు అందించాల్సిన యూరియాను సెప్టెంబర్ నెలలో అందజేస్తామని రైతులు ఎలాంటి ఆందోళన చేయవద్దని మండల తహసిల్దార్ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు యూరియా దొరకడం లేదని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.యూరియా కొడతా ఉందని అసత్య ప్రచారాలు చేసినట్లయితే చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు పంటకు కావలసిన యూరియా మోతాదులో వాడుకోవాలని అంతకు మించి వాడితేతెగులు వచ్చే అవకాశం ఉందన్నారు.రైతులు దళాలను నమ్మిమోసపోద్దన్నారు.

## ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన తహసిల్దార్

మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్...



దూల్మిట్ట మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ లను పాఠశాలలను దూల్మిట్ట తహసిల్దార్ సింహాచలం మధుసూదన్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను పాఠశాలలను తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు. రైతులకు ఎలాంటి ఎరువుల కొరత లేకుండా ప్రభుత్వ నిబంధనలను ఫర్టిలైజర్ యజమానులు తప్పకుండా పాటించాలని సూచించారు. నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం మండల కేంద్రంలోని పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ, ఏఈఓ లు రాధిక, కల్పన, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ లను సద్వినియోగం చేసుకోవాలి

సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:

ప్రభుత్వ అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ల ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్ అన్నారు. గురువారం సిద్దిపేట రూరల్ మండలం ఇరుకోడు గ్రామంలోని ప్రభుత్వ ఐటీఐ లోని అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఐటీఐ కాలేజ్ లో అందిస్తున్న శిక్షణ వివరాలను కాలేజ్ ప్రిన్సిపాల్ రామనుజ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో 10వ తరగతి పూర్తయిన విద్యార్థులకు సిద్దిపేట, కుకునూరుపల్లి, దుబ్బాక ప్రభుత్వ ఐటీఐ లలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా, అధునాతన మిషనరీల ద్వారా శిక్షణ ఇస్తూ, వందశాతం ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని అన్నారు. జిల్లాలో ఆటో మొబైల్, భారీ, చిన్నతరహా వాహనాల యంత్రాల పనితీరు, ప్లంబింగ్, సిఎన్సి మిషనరీ ఇతర సాంకేతిక పరిజ్ఞానం పై అందిస్తున్న శిక్షణను, స్వయం ఉపాధి రంగాలపై విద్యార్థులకు అందిస్తున్న శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



# రసాయన ఎరువులకు ధీటుగా నానో యూరియా తో ప్రయోజనాలు

**నానో తో పర్యవరణ పరిరక్షణ**
**పోషక విలువల సామర్థ్యం ఎక్కువ**
**నేలకు, పంట కు మేలు**
**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



రామాయంపేట మేజర్ న్యూస్

నానో యూరియా తో అనేక ప్రయోజనాలు ఉన్నాయని రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు రామాయంపేట మండలం తొనిగండ్ల గ్రామంలో రైతు ఆంజనేయులు నానో యూరియా వాడకాన్ని డీఏవో మరియు వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నానో యూరియా వాడకం వల్ల దిగుబడిలో అద్భుత ప్రయోజనాలు ఉన్నాయని అత్యంత ప్రయోజన కరిణిగా ఉన్న నానో యూరియాని రైతులు వాడే విధంగా చూడాలన్నారు నానో యూరియా అనేది నానోటెక్నాలజీ సహాయంతో తయారు చేయబడిన ద్రవ రూపంలో ఉండే ఎరువు... దీనిని వాడకం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు నానో యూరియా మొక్కలకు సమర్థవంతంగా నత్రజనిని అందిస్తుందని , పంట దిగుబడిని పెంచడంలో సహాయపడుతుందన్నారు సాంప్రదాయ యూరియా వాడటం వల్ల పర్యవరణ కాలుష్యం,భూగర్భ జల వనరులకు ఇబ్బంది కలగడమే కాకుండా , నేలకు కూడా చాలా నష్టం కలుగుతుందన్నారు సాంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియా తక్కువ మొత్తంలో వాడడం వల్ల..ఇది మట్టి, నీటి కాలుష్యాన్ని తగ్గిస్తుందన్నారు అధిక దిగుబడి తో పాటు మెరుగైన పోషక విలువలతో కూడిన పంటలను పండించడానికి నానో యూరియా సహాయపడుతుందన్నారు నానో యూరియా ద్రవ రూపంలో ఉండటం వల్ల, రవాణా, నిల్వ చేయడం సులభతరమన్నారు క్షేత్ర స్థాయిలో రైతుల తో సమావేశం ఏర్పరచి.. నానో యూరియా వాడకం పైన విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు పంటలకు రసాయన ఎరువులు వేస్తేనే దిగుబడులు వస్తాయన్న ఆలోచనలో రైతులు ఉన్నారని... పంట ఆరోగ్యం, నాణ్యమైన ఉత్పత్తికి పచ్చిరొట్ట, సేంద్రియ, జీవన ఎరువులు ఎలా ఉపయోగపడతాయో నానో యూరియా కూడా అంతేనని అధికారులు రైతులకు వివరించాలన్నారు పంటలకు పోషకాలు అందించడంలో రసాయన ఎరువులకు ధీటుగా నానో ఎరువులు పనిచేస్తయన్నారుసంప్రదాయ యూరియా నత్రజని వాయువుగా మారి వాతావరణంలోకి విడుదలై పర్యావరణానికి హాని చేస్తుందని... రసాయన యూరియా అధిక వాడకం వల్ల పొటాష్, పాస్పరస్ లభ్యతను తగ్గిస్తుందని... నత్రజనిని వేగంగా విడుదల చేసే సంప్రదాయ యూరియా కంటే.. నానో యూరియా బెటర్ అని కలెక్టర్ తెలిపారు సారవంతమైన నేలను కాపాడుకోడానికి నానో ఎరువుల వాడకం మంచిదని.... నానో సాంకేతికపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు అనంతరం యూరియా సరఫరా గురించి మాట్లాడుతూ.ఇప్పటివరకు ఆగస్టు మాసం అవసరం మేరకు ఎరువుల సరఫరా చేయడం జరిగింది ఎలాంటి ఎరువుల కొరత లేకపోయిన సెప్టెంబర్ మాసములో కొనుగోలు చెయ్యవలసిన రైతులు కూడా ఇపుడే కొనుగోలు చేయడం వల్ల ఎరువుల దుకాణాల వద్ద రద్దీ ఏర్పడుతుందని అన్నారు.

జిల్లాలో రాబోవు 10 రోజుల్లో సుమారుగా 1000 నుండి1500 మెట్రిక్ టన్నుల యూరియ అందుబాటులోకి రానున్నది. కావున రైతులు ఆందోళన చందవద్దని తెలిపారు.సెప్టెంబర్ మాసానికి సరిపడా 4000 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరాకు కూడా రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులు హామీ ఇచ్చిన నేపథ్యంలో రైతులు చిరుపొట్ట దశలో వేసే ఎరువులు సెప్టెంబర్ లోనే కొనుగోలు చేయాలని రైతులకు విజ్ఞప్తి. చేశారు.

రైతులు అవసరం మేరకు తగిన సమయంలో తగిన మోతాదులో మాత్రమే ఎరువులు కొనుగోలు చేయాలని కృత్రిమ కొరత ఉందని వదంతులు నమ్మవద్దని మనవి. అందరి రైతుల అవసరానికి తగ్గట్టుగా, వ్యవసాయ శాఖ దశల వారీగా ఎరువులు అందుబాటులో తప్పకుండా ఉంచుతోందని సమస్త రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్, మండల వ్యవసాయ అధికారులు రాజ్ నారాయణ తో పాటు రైతులు తదితరులు పాల్గొన్నారు

## వినాయక చవితి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

మెదక్ మేజర్ న్యూస్



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్లో పిస్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగను ఇలాంటి గొడవలు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. వినాయక మండపానికి కచ్చితంగా ఆన్లైన్లో అనుమతి తీసుకోవాలి. మండపాల వద్ద విద్యుత్ అనుమతులు తప్పనిసరి మండపాల వద్ద ప్రతిరోజు ఇద్దరు ఉండాలి.డీజే కు ఎటువంటి అనుమతులు లేదు ఒకవేళ డీజే పెట్టినచో వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిమర్జన సమయంలో సాయంత్రం లోపే నిమజ్జన కార్యక్రమం పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఎటువంటి ప్రమాదాలకు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీస్ కమిటీ సభ్యులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ పోచమ్మ దేవతలకు ముదిరాజుల బోనాలు.

చేర్యాల మేజర్ న్యూస్



%చేర్యాల పట్టణంలో ముదిరాజుల కులదైవమైన పెద్దమ్మ పోచమ్మ దేవతలకు బోనాలు ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణంలోని ముదిరాజ్ కులస్తులు తమ ఆరాధ్య దైవమైన పెద్దమ్మ పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలను ఊరేగింపుగా తీసుకొని ఆలయానికి వెళ్లి అమ్మవార్లకు సమర్పించారు ఈ వేడుకలో డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# 24 న జోగిపేట కు మందకృష్ణ రాక




**మేజర్ న్యూస్ పుల్కల్**

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నెల 24 న జోగిపేటకు మందకృష్ణ వస్తున్నారని ఎమ్మార్పీఎస్ నాయకులు గురువారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 24న జోగిపేటలో నిర్వహిస్తున్న వృద్ధులు, వికలాంగులు, వితంతువుల పెన్షన్ల పెంపుకై నిర్వహిస్తున్న సభకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరు అవుతున్నారనికాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో చెప్పిన విధంగా పెన్షన్లు పెంచాలనే డిమాండ్ తో వచ్చే నెల 09 తారీకు హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించబోయే భారీ బహిరంగ సభకు సన్నాహకంగా ఆందోల్ నియోజకవర్గంలో లో ఈ నెల 24 న సన్నాహక సభ నిర్వహించబోతున్నామని ఈ సభకు ఆందోల్ నియోజకవర్గంలోని వృద్ధులు వితంతువులు వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సమన్వయ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన విధంగా వృద్ధులు వితంతువులకు 4000 వేలు వికలాంగులకు 6000, ఒంటరి మహిళలకు 4000 , కండరాల నరాల క్షీణత తో బాధ పడుతున్న వారికి 15000 వేల పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ప్రభుత్వం తో పెన్షన్ల దారుల తరపున తాడో పేడో తేల్చుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె సంజీవయ్య , మాజీ అర్జునయ్య , కాశపాగ ఇమ్మయ్య జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు ఏర్పుల కృష్ణ, సంటెనోళ్ళ సంజీవయ్య, MRPS జిల్లా అధ్యక్షుడు మైసగల్ల బుచేంద్ర, పెద్ద గీత MRPS రాష్ట్ర నాయకురాలు.కాకతీయ యూనివర్సిటీ నాయకుడు ఎర్రోళ్ల పోచయ్య, మాజీ కౌన్సిలర్ సంతోష్ ,చౌటకూర్ మండల MRPS అధ్యక్షుడు ఎర్రోళ్ల రమేష్, జిల్లా కార్యదర్శి,నల్లోల ప్రవీణ్. తుమ్మల యాదగిరి జిల్లా నాయకులు. ప్రశాంత్. అర్జునయ్య తదితరులు పాల్గొన్నారు.

# వెంటనే మరమ్మత్తులు చేపట్టాలి

### రోడ్డుపై సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట మండలం చందాపూర్ గ్రామానికి వెళ్లే రోడ్డు గుంతల మయంగా మారడం వలన వాహనాలు పోవడానికి ఇబ్బందిగా ఉన్నాయని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని, సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చందాపూర్ గ్రామానికి వెళ్లే రోడ్డుపై నిరసన నిర్వహించడం జరిగింది ఈ



సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ చందాపూర్ గ్రామానికి వెళ్లే రోడ్డు మొత్తం గుంతల మయంగా మారింది అన్నారు వాహనాలు అసలు పోవడానికి రావడం లేదు గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాల వల్ల ఇంకా రోడ్డు మొత్తం అధ్వానంగా తయారైంది అన్నారు . చాలా రోజుల నుంచి రోడ్డు బాగు చేయాలని అనేక సార్లు అడిగినా అధికార యంత్రాంగం స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు ఈ చందాపూర్ గ్రామం గుండ మునిపల్లి మండలానికి కూడా అనేక గ్రామాలకు ఈ రోడ్డుపైనే వెళుతున్నారు తక్షణమే ప్రభుత్వం తాత్కాలికంగా ప్రజల సౌకర్యార్థం కోసం వెంటనే మరమ్మతులు చేయించాలని ఆయన డిమాండ్ చేశారు శాశ్వత పరిష్కారం కోసం బీటీ రోడ్డు వేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రమేష్ గౌడ్ నర్సింలు, మల్లేశం శ్రీనివాస్ మూర్తి, రాజు తదితరులు పాల్గొన్నారు

# జాతీయ వృద్ధుల దినోత్సవం

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి**

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం ఈ రోజు ది గ్రేస్ వృద్ధాశ్రమం, సంగారెడ్డి నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య తనికి నిర్వహించటం జరిగినది.ఈ తనికి లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య మాట్లాడుతూ వృద్ధుల పట్ల చిన్న చూపు చూడకుండా వాళ్ళ యొక్క బాగోగులు చూసుకుంటూ వారిని గౌరవంగా చూడాలి అన్నారు. అదేవిధంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తెలిపారు. న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు. 2025 సీనియర్ సిటిజన్ దినోత్సవం యొక్క థీమ్ " సమగ్ర భవిష్యత్తు కోసం వృద్ధుల స్వరాలను శక్తివంతం చేయడం ", మన సమాజంలోని వృద్ధుల దృక్పథాలు, అనుభవాలు మరియు జ్ఞానాన్ని గుర్తించడం మరియు విస్తరించడం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది ఈ తనికి లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య , వృద్ధులు, ది గ్రేస్ వృద్ధాశ్రమం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బ్రిడ్జిని పరిశీలించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గం మండల పరిధిలోని అనంతసాగర్ మరియు సత్యగామా గ్రామానికి వెళ్ళే రహదారి లోని బ్రిడ్జి గత కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా బ్రిడ్జి ప్రమాదానికి గురైన విషయాలు తెలుసుకొని బ్రిడ్జిని అధికారులతో కలిసి గురువారం పరిశీలించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఈ యొక్క రెండు బ్రిడ్జిలను వెంటనే మరమ్మత్తు చేయాలని ప్రజలకు రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురు అవ్వకుండా చూసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి సూచించారు ఈ కార్యక్రమంలో వారి వెంట పిఏసిఎస్ చైర్మన్ అశోక్ రెడ్డి పట్లోళ్ల శివారెడ్డి, సుఖేందర్ రెడ్డి, అంజి రెడ్డి, వాగ్గు హనుమంతు, చాకలి లింగమయ్య, తెలుగు రాములు, యాదయ్య, కిష్టయ్య, సూర్య ప్రకాశ్ రెడ్డి, లోకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# నూతనంగా ఎన్నికైన సంగప్పకు ఘన సన్మానం

**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**

జహీరాబాద్ సార్వజనిక గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన



బొల్లార్ సంగప్పను గురువారం ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు ఘనంగా సన్మానించారు. అంతకుముందు జహీరాబాద్ నియోజకవర్గ ఎన్ఎంఆర్ యువసేన అధ్యక్షులు బొయిని రవి ముదిరాజ్, మహేష్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో భీష్మ పితులు రాష్ట్ర కార్యదర్శి బొల్లార్ సంగప్పను శాలువ పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి పదవులు మరెన్నో ముందు ముందు ఉన్నత స్థాయికి ఎదగాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొనడం జరిగింది.

# ముదిరాజ్ లు ఆర్థిక, రాజకీయంగా ఎదగాలి

**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**

ముదిరాజ్ లు ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ పులిమద్ది సాయన్న ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 60లక్షలు జనాభా కలిగిన ముదిరాజ్ లు ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాలో చాల వెనుకబడి ఉన్నారని పేర్కొన్నారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్న ముదిరాజ్ లకు దక్కాల్సిన హక్కులను రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని, అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ లను రాజకీయంగా, విద్యా, ఆర్థికంగా అభివృద్ధి చెందకుండా, కేవలం కరివేపాకు లాగ ప్రభుత్వాలు వాడుకుంటూ చులకన చేస్తున్నాయని మండి పడ్డారు. స్వాతంత్ర్యం సమరంలో బ్రిటిష్ వారిని ఎదిరించి సిస్తూ ఎందుకు కట్టాలి, నారు పోశావా..? నీరు పెట్టావా.. అరే తెల్ల కుక్క అని సంకెళ్ళు తెచ్చి పోరాటం చేసి ఎదిరించి కొట్లాడిన విప్లవ వీరుడు యయాతి వీరుడని గుర్తు చేశారు. ముదిరాజ్ లందరు మండలంలోని ప్రతి గ్రామంలో కమిటీ వేసి ఐక్యమత్యంతో ఉండి విద్యా, ఆర్థికంగా, రాజకీయంగా మొదటి స్థానంలో ఉండాలని, పట్టు పడితే ఉడుము పట్టు పట్టాలని పిలుపునిచ్చారు. త్వరలోనే గ్రామ ముదిరాజ్ కమిటీలను నియమించడం జరుగుతుందని, ముదిరాజ్ సంఘం సభ్యులంతా కలిసిమెలిసి నడవడికలో ముందుండాలని పిలుపునిచ్చారు. ముదిరాజ్ సంఘం నూతనంగా ఎన్నికైన వారిని సంఘం సభ్యులు పూల మాలలతో ఘనంగా సన్మానించారు. మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు వెంకటేష్ ముదిరాజ్, మండల ప్రధాన కార్యదర్శి దయాకర్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు అంజి, ముదిరాజ్ సంఘం కార్యదర్శులు, సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా యువ నాయకులు మధు ముదిరాజ్, బక్కప్ప ముదిరాజ్, శరత్ ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్, సాయిచరణ్ ముదిరాజ్, సంఘం సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# ధ్వంసమైన మాదారం రోడ్డును పరిశీలించిన కమిషనర్

జిన్నారం మేజర్ న్యూస్:



గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామంలో ధ్వంసమైన రోడ్డును మున్సిపల్ కమిషనర్ వెంకట రామయ్య బుధవారం పరిశీలించారు. అనంతరం ఆయన ఆర్అండ్బి అధికారులతో మాట్లాడుతూ.. తొందరలోనే రోడ్డుకు మరమ్మతులు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మాజీ సర్పంచ్ సరిత సురేందర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ

దుబ్బాక మేజర్ న్యూస్:



నియోజక వర్గ పరిధిలో అక్బర్ పేట భూంపల్లి మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో గురువారం రోజునఎం జీ ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులు 8 లక్షల రూపాయలతో మంజూరైన నూతన అంగనవాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఉషయ్యా గారి రాజి రెడ్డి. ఈ సందర్భంగా చిట్టాపూర్ గ్రామానికి అంగన్వాడి భవనం మంజూరు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ భవనం మంజూరు చేసిన దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి చిట్టాపూర్ వాస్తవ్యులు సోలిపేట ప్రసాద్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, చిట్టాపూర్ గ్రామ అధ్యక్షులు రెడ్డి బాల నర్సు, ఉపాధ్యక్షులు సిద్ధిని పెద్దరాజు మండల నాయకులు సురేందర్ రెడ్డి బాల్తే వెంకటేశం ఇందిరమ్మ కమిటీ మెంబర్లు జంగి బిక్షపతి సిద్ధిని రాజ మల్లయ్య, జంగి రమేష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నగరం లక్ష్మి, గ్రామ పార్టీ నాయకులు దుబ్బాక భానుప్రసాద్, సిద్ధిని పెద్ద స్వామి,కమటం రమేష్, రేఖ%శీ% బిక్షపతి, పాల్గొన్నారు.

## జోగిపేట మున్సిపల్ వినాయక ఉత్సవాలకు చిట్టిబాబు రూ.60 వేలు అందజేత

అందోల్ మేజర్ న్యూస్

జోగిపేట మున్సిపాలిటీకి వినాయక నవరాత్రోత్సవాలకు రూ.60 వేలను మాజీ 17 వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు ముదిరాజ్ గురువారం మున్సిపల్ సిబ్బందికి అందజేశారు. గత సంవత్సరం మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ప్రతిష్టించిన వినాయక విగ్రహం వద్ద నిర్వహించిన లడ్డును వేలంలో రూ.40 వేలకు చిట్టిబాబు దక్కించుకున్నారు. లడ్డు వేలం డబ్బులు రూ.40 వెలతో పాటు ఈ సంవత్సరం ఉత్సవాల నిర్వహణకు రూ. 20 వేలు విరాళంగా మొత్తం రూ.60 వేలు శానిటరీ ఇన్స్పెక్టర్ వినయ్, సిబ్బంది నారాయణ, మహేందర్, లక్ష్మి నారాయణ లకు అందజేశారు. మునిసిపల్ సిబ్బంది చిట్టిబాబు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# దెబ్బతిన్న రోడ్లకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలి

### తాసిల్దార్ కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం.. సిఐటియు నాయకులు...




గుమ్మడిదల మేజర్ న్యూస్

గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధి నుంచి కానుకుంట-కు వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయంగా, మారిపోయింది. గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు, ఎదుర్కొంటున్నారు.ఏళ్ల తరబడి ఈ రోడ్డు మరమ్మత్తులకు, నోచుకోని దారుణమైన పరిస్థితి నెలకొంది. నిత్యం పరిశ్రమలకు చెందిన, వందల వాహనాలు, ఇతర గ్రామాలకు వెళ్లే వాహనదారులు నరక యాతన పడుతున్నారు. తక్షణమే రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలి, అని సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో గురువారం గుమ్మడిదల తాసిల్దార్ కార్యాలయం, ముందు ధర్నా నిర్వహించి ,తాసిల్దార్ పరమేశంకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం, సిఐటియు నాయకులు మాట్లాడుతూ... ఎన్ని ప్రభుత్వాలు మారిన కానుకుంట రోడ్డుకు, మరమ్మత్తులు మరిచి మాటలు చెబుతున్నారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని కానుకుంట గ్రామానికి వెళ్లాలంటే,జంకుతున్న ఇతర గ్రామాల ప్రజలు, పరిశ్రమలకు వెళ్లే కార్మికులు. రోజు రోజుకి ఏదో ఒక ప్రమాదం సంభవిస్తూనే ఉంది. ఇంత ప్రమాదాలు జరుగుతున్నా, గాని అధికారులు, రాజకీయ నాయకులు, గప్చుప్ -గా- ఉండడంపై స్థానిక ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.నిత్యం ఎక్కడో ఒకచోట, ఎమ్మెల్యే ఫండ్స్ తో ఎమ్మెల్యే సొంత నిధులతో, రోడ్లు మరమ్మత్తులు చేపడుతుండు- గాని ఇక్కడ కానుకుంట రోడ్డు పరిస్థితి గాలిలో వదిలేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కానుకుంట రోడ్డు మరమ్మతులు, చేపట్టి ప్రజల కష్టాలు తీర్చాలని వేడుకుంటున్నారు.

# దిగ్విజయంగా ప్రభుత్వం ప్రజా పాలన

కొండాపూర్ మేజర్ న్యూస్

ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని కొండాపూర్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్ అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను సమపాళ్లలో అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు.మహిళలకు ప్రత్యేక సౌకర్యం మహిళల ప్రయాణానికి ఉచిత బస్సు సేవలను అందించడం, గృహలక్ష్మి పథకం ద్వారా గృహనిర్మాణానికి నేరుగా ఆర్థిక సహాయం అందించడం ప్రభుత్వం దివిజయంగా కొనసాగిస్తున్న పథకాలలో ముఖ్యమని ప్రభుదాస్ తెలిపారు.

రైతులకు అండగా

రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత విద్యుత్ (200 యూనిట్ల వరకు) వంటి పథకాల ద్వారా వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.

ఇళ్ల కల సాకారం

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే బేస్మెంట్ లెవల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి ఒక లక్ష రూపాయల వరకు నేరుగా అకౌంట్లలో జమ అయ్యాయని వివరించారు.

ప్రతి అర్హునికి రేషన్ కార్డు

గత పది సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చిందని ప్రభుదాస్ గుర్తుచేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తూ, సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించడం ద్వారా పేదలకు ఊరట కలిగించిందని తెలిపారు.

ఉద్యోగ అవకాశాల కల్పన

యువతకు ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేస్తూ, క్యాలెండర్ ప్రకారం ప్రకటనలు విడుదల చేస్తున్నారని ఆయన వివరించారు.

"ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు . ఎమ్మెల్యేలు వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి. టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి. కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ, సంక్షేమంతో పాటు అభివృద్ధిని కూడా శరవేగంగా ముందుకు తీసుకువెళ్తున్నారు" అని ప్రభుదాస్ స్పష్టం చేశారు.



# కష్టాల్లో కూలిపోతున్న వ్యవసాయదారులు...

గుమ్మడిదల మేజర్ న్యూస్



రైతు పంటలకు, కనీస ధర లేని పరిస్థితి దౌర్భాగ్యమైన కాంగ్రెస్ పాలన, రుణమాఫీ పేరుతో మోసం, వాస్తవానికి ఉపశమనం లేని స్థితి. పంట బీమా, రైతులకు చేరకపోవడం, లబ్ది మధ్యవర్తులకే పరిమితం, దారుణమైన పరిస్థితి కాంగ్రెస్ పాలన లో రావడం, రాష్ట్ర ప్రభుత్వానికి సిగ్గు-చేటని, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం సిజిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో, ఆయన మాట్లాడుతూ... బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రైతులకు అన్ని విధాలుగా అండగా నిలిచిందని ఆయన అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ ఆయంలో, యూరియా కోసం అల్లాడుతున్న రైతులు, ఎరువుల కోసం క్యూలో రైతుల కష్టాలు,కష్టానికి కన్నీళ్లు మిగిల్చిన యూరియా కొరత, అని కాంగ్రెస్ పార్టీ పై దుమ్మెత్తి, పోసిన, బిఆర్ఎస్ నాయకులు, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతులకు యూరియా, అందించి రైతుల కష్టాలు తీర్చాలని ఆయన తెలిపారు. లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసనలు రాస్తారోకోలు, చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ రెడ్డి ,సదానంద రెడ్డి, సత్యనారాయణ ,సంజీవరెడ్డి, సుధాకర్ రెడ్డి ,సూర్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి , జైపాల్ రెడ్డి, కర్ణాకర్ గౌడ్, శివ ,రమేష్ , రైతులు పాల్గొన్నారు.

# గర్భిణీ రోగులపై డాక్టర్ దురుసు ప్రవర్తన

## బయటకు వెళ్లాలంటూ వార్నింగ్
## గర్భిణీ మహిళ సాయి భవానీ ఆవేదన
## మంత్రి చర్యలు తీసుకోవాలని వినతి



**అందోల్ మేజర్ న్యూస్:**

జోగిపేట ఏరియా ఆసుపత్రిలో గర్భిణీ రోగుల పట్ల గైనకాలజిస్టు దురుసుగా ప్రవర్తిస్తూ మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఏమైనా సలహాలు అడిగితే కస్సు బుస్సు మనడమే కాకుండా బయటకు నడవాలని, లేనట్లయితే పోలీసులను పిలుస్తానని, లేకుంటే సెలవు పెట్టి వెళ్లిపోతా నీకు డెలివరీ ఎవరు చేస్తారో చూస్తా అంటే బెదిరిస్తున్నారని గర్భిణీ మహిళలు ఆరోపిస్తున్నారు. గురువారం జోగిపేటకు చెందిన సాయి భవానీ అనే గర్భిణీ మహిళ పరీక్షలు చేయించుకునేందుకు ఆసుపత్రికి రాగా డ్యూటీలో ఉన్న గైనకాలజిస్టు డాక్టర్ తస్లీమా ఆమెపై ఆగ్రహాన్ని ప్రదర్శించారు. నిన్న ఎందుకు రాలేదని, నీ ఇష్టం వచ్చినప్పుడు వస్తావా? అంటూ కోపగించుకున్నారు. మీరు చెప్పినందుకే సంగారెడ్డి ఆసుపత్రికి వెళ్లి కుట్టు వేయించుకున్నానని, అక్కడికి వెళితే జోగిపేటలో వేయరా అని ప్రశ్నిస్తున్నారని చెప్పగానే డాక్టర్ ఒకింత ఆగ్రహాన్ని ప్రదర్శిస్తూ బయటకు వెళ్లిపోయారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి దామోదర రాజనర్సింహ ఈ విషయమై విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని మహిళ సాయి భవానీ కోరారు. ఈ సంఘటన విషయమై జిల్లా వైద్య అధికారి అయిన డాక్టర్ సంగారెడ్డికి ఫోన్ చేసి ఫిర్యాదు చేసారు.

# గురువుల ఆశీస్సులతో నియోజకవర్గానికి శుభశక్తి

## సెప్టెంబర్ 2 3 4 వ తేదీలో ఎస్జి ఎఫ్ క్రీడోత్సవాలు...



**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు నియోజకవర్గ స్థాయి గురుపూజోత్సవ, వేడుకలు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు, పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సెప్టెంబర్ 8,13 తేదీలలో నియోజకవర్గ స్థాయిలో, ఈ వేడుకలు నిర్వహించేందుకు, సన్నాహం సిద్ధం చేశారు. ప్రతి ఏటా నిర్వహించే, ప్రభుత్వం ఆధ్వర్యంలో స్కూల్ గేమ్స్, ఫెడరేషన్, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు, పటాన్చెరు పట్టణం వేదికగా నిలవబోతుందని, ఆయన అన్నారు. గురువారం పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, నియోజకవర్గ పరిధిలోని మండల విద్యా అధికారులు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, పీఈటీలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గ స్థాయి లో ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులను గౌరవిస్తూ గురుపూజోత్సవ వేడుకలు 13వ తేదీన ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులను సన్మానించే విధంగా పూజోత్సవం వేడుకలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే 2,3,4 తేదీలలో నియోజకవర్గ పరిధిలోని ప్రతి మండల కేంద్రంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో వాలీబాల్ ,కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి మండలానికి క్రీడాల నిర్వహణ కోసం 30 వేల రూపాయల చొప్పున సొంత నిధులు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు పి పి రాథోడ్ , నాగేశ్వరరావు నాయక్ ,ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శివాలయ 15 వ వార్షిక మహోత్సవం.

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట పట్టణంలోని కోహిర్ గౌని లోని శ్రీ శివాలయం 15 వ వార్షిక మహోత్సవంలో భాగంగా ఉదయము స్వామి వారి సుప్రభాత సేవ తదుపరి మహాగణపతి మహాగౌరీ స్వస్తి పుణ్యాహవాచనం ఆవాహిత మంటపదేవత, రుద్ర స్వాకార హవనము,రుద్రాభిషేకము తదుపరి ఈ సంవత్సరము ప్రప్రథమంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవము అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు దేవాలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. దేవాలయం నిర్మించి 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంలో ఈ సంవత్సరము విశేషంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం నిర్వహించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని భక్తులు తమ సంతోషాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు దేవాలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొని ఆదిదంపతుల ఆశీస్సులు పొంది మహా ప్రసాదం స్వీకరించారు.



# విజేతలకు మెడల్స్ మరియు ప్రశంస పత్రాలు బహుకరణ

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**




సదాశివపేట పట్టణంలోని జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ లో నిర్వహించిన ఐఐటి /నీట్/ ఒలంపియాడ్ జులై-2025 ఎగ్జామ్ లో ఫస్ట్ మరియు సెకండ్ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం మెడల్స్ మరియు ప్రశంస పత్రాలను అందజేసినారు .ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సివిల్ సర్జన్ డాక్టర్ పట్నం గిరి హాజరై విద్యార్థులకు మెడల్స్ మరియు ప్రశంస పత్రాలను అందజేసినారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ మారుతున్న సమాజానికి అనుగుణంగా విద్యార్థులందరూ కూడా సబ్జెక్టు పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలని మరియు విద్యార్థులందరూ కూడా మంచి లక్ష్యంతో చదువుకొని ఉన్నత స్థానంలో ఉండాలని సూచించారు .ఈ కార్యక్రమంలో స్కూల్ సెక్రటరీ పోలా వెంకటేశం,కరస్పాండెంట్ రఘువర్ధన్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీమతి ప్రీతి, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల అక్రమ రవాణా పై అవగాహన

**మునిపల్లి సూర్య మేజర్ న్యూస్:**

## నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ కార్యక్రమం

సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం వోక్స్ యునివార్సిటిలో గురువారం మహిళా శిశు వికాలంగుల, వయో వృద్దుల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ క్రింద మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా పై,విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా న్యాయసేవాధికారి సంస్థ సెక్రెటరీ సౌజన్య మాట్లాడుతూ %చీణూూ% చట్టం పై అవగాహనా కల్పించారు. మాదకద్రవ్యాల సరపరాముఠాలు ప్రధానంగా విద్యార్థుల నే లక్ష్యంగా చేస్తూ వారిని మాదకద్రవ్యాలకు అలవాటు చేసి వారి ద్వారానే మాదకద్రవ్యాల సరపరా చేస్తున్నారని. విద్యార్థులు వాటి కోసం నేరాలకు పాల్పడి తమ బంగారు భవిష్యత్తు నిర్వీర్యం చేసుకుంటున్నారని తెలిపారు. కావున యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. సంగారెడ్డి జిల్లా సంక్షేమ అధికారి లలితా కుమారి మాట్లాడుతూ విద్యార్థులు మరియు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహనా కల్పించుటకై వివిధ శాఖల సమన్వయము తో తెలంగాణా ప్రభుత్వము “మిషన్ పరివర్తన” కార్యక్రమమును నిర్వహిస్తున్నట్లుగా తెలియజేసారు ఎవరైనా మాదకద్రవ్యాలను సేవిస్తున్న లేదా విక్రయిస్తున్న “నషా ముక్త్ భారత్ అభియాన్” హెల్ప్ లైన్ నెం. 14446 ఫోన్ ద్వారా తెలియజేయవచ్చని తెలిపారు. తదనంతరం మాదకద్రవ్యాల దుర్వినియోగం పై జిల్లా అధికారులు పోస్టర్స్ ఆవిష్కరించారు మరియు విద్యార్థులచే నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమ.ము వయో వృద్దుల సంక్షేమ శాఖ , యూనివర్సిటీ డైరెక్టర్ శశికాంత్ ఉపాధ్యాయ,, యూనివర్సిటీ డీన్ అన్నం నేని శ్రీలత, శ్రీధర్ డైరెక్టర్ అండ్ సెక్యూరిటీ, కాంకోల్ మెడికల్ ఆఫీసర్ రాణి, ఎక్సైజ్ ప్రొహిబిషన్ సబ్ ఇన్స్పెక్టర్ సతీష్, జగదీశ్వర్ పోలీస్ అధికారి , మహిళా జిల్లా సాధికారత సమాన్వయకర్త పల్లవి,మరియు మహిళా శిశు దివ్యాంగుల వయో వృద్దుల సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



